క్లుప్తంగా

ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలి



వివరాలు తెలుసుకుంటున్న శేషాద్రి

వీర్నపల్లి: మండలంలోని ఎర్రగడ్డ తండా గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్డీఏ పీడీ శేషాద్రి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అకాలవర్షాలతో రైతులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ధాన్యం కొనుగోళ్ల త్వరగా పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో డీపీఎం పాపారావు, ఏపీఎం నర్సయ్య, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

చల్లంగా చూడు తల్లీ..



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

చందుర్తి: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో బుధవారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు నెత్తిన బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, పిల్ల పాపలను చల్లంగా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో అన్ని కుల సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



పార్టీలో చేరినవారితో బండి సంజయ్

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన పలువురు యువకులు జిల్లా అధికార ప్రతినిధి బందారపు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. పట్టణానికి చెందిన మాజీ వార్డుసభ్యుడు గంట బాలకృష్ణ గౌడ్, రావుల శ్రీనాథ్‌రెడ్డితో పాటు మరో పదిమంది యువకులు పార్టీలో చేరారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బందారపు లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, వంగ శ్రీకాంత్‌రెడ్డి, అబ్దుల్ మియా, తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంపై ఫిర్యాదు

తంగళ్లపల్లి: మండలంలోని నేరెళ్ల పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఏఎస్‌ఎంపై రామచంద్రాపూర్ గ్రామస్తుడు బుధవారం మె డికల్ అధికారికి ఫిర్యాదు చేశాడు. రామచంద్రాపూర్‌కు చెందిన గడ్డం భాస్కర్ తన తొమ్మిది నెలల కుమారుడికి వ్యాక్సిన్ వేయడంలో ఏఎన్‌ఎం కరుణ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, గతంలోనూ ఇలాగే ప్రవర్తించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు



డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్న ఎస్సై సుధాకర్

తంగళ్లపల్లి: మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని తంగళ్లపల్లి ఎస్సై దాస సుధాకర్ అన్నారు. బుధవారం రాత్రి మండలకేంద్రంలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపిన ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సిరిసిల్లకు చెందిన ఫాకిర్ మహమ్మద్, సతీశ్, హుస్సేన్, రాము, రామకృష్ణ, ఇబ్రహీంపూర్‌కు చెందిన భిక్షపతిపై కేసు నమోదు చేశామన్నారు. ఏఎస్సై చంద్రమౌళి, సిబ్బంది ఉన్నారు.

పోయిన సెల్‌ఫోన్ అప్పగింత



బాధితుడికి సెల్‌ఫోన్ అందిస్తున్న ఎస్సై

తంగళ్లపల్లి : ఇల్లంతకుంట మండలం గాలిపెల్లికి చెందిన ముసుకు రాజిరెడ్డి ఈనెల 1న రూ.18వేల విలువ చేసే తన సెల్‌ఫోన్ పోగొట్టుకోగా బుధవారం అప్పగించారు. ఎస్సై రాజు మాట్లాడుతూ సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా సెల్‌ఫోన్ గుర్తించినట్లు తెలిపారు. ఫోన్ గుర్తింపులో కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ లక్ష్మీనారాయణను అభినందించారు.

ఆహ్లాదానికి దూరం..



మూసి ఉన్న కోరుట్లపేట పల్లె ప్రకృతి వనం



నారాయణపూర్‌లో ఎదగని మొక్కలు

- పల్లె ప్రకృతి వనాలపై పట్టింపేది ?
- మండలంలోని 23 గ్రామాల్లో రూ.57.55 లక్షలతో ఏర్పాటు
- ఉపయోగంలో లేని ప్రకృతి వనాలు
- చర్యలు చేపట్టాలని డిమాండ్

ఎల్లారెడ్డిపేట: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఆహ్లాదం కల్పించేందుకు గత ప్రభుత్వం రూ.లక్షలాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలు ఉపయోగంలో లేకుండా పోయాయి. అధికారులు పర్యవేక్షణ లోపంతో ఆహ్లాదానికి దూరమవుతున్నారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.57.55 లక్షలతో ఐదేళ్ల క్రితం ఉపాధిహామీ పథకంలో ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. మండలంలో 23 ప్రకృతి వనాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చారు. రాగట్లపల్లిలో మాత్రం ప్రకృతివనం అందుబాటులోకి రాలేదు. మొదట్లో అన్ని సౌకర్యాలతో పాటు అధి కారుల పర్యవేక్షణ ఉండేది. రెండేళ్లు ఉపాధిహామీ అధికారుల పర్యవేక్షణలో ఉన్నప్పుడు ఉపయోగంలో ఉండేవి. వీటి పర్యవేక్షణ గ్రామ పంచాయతీలకు అప్పగించడంతో వినియోగంలో లేకుండాపోవడంపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యం..

మండలంలో ఐదేళ్ల క్రితం పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయగా వృద్ధులు, చిన్నారులు ఉదయం, సాయంత్రం సేద తీరేవారు. కానీ ఇది ఎంతోకాలం నిలువలేదు. వీటి నిర్వహణ బాధ్యతలు గ్రామ పంచాయతీలకు అప్పగించడంతో నేడు గడ్డి, పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. వారం, పది రోజుల కోసారి పెరిగిన గడ్డి, మొక్కలను తొలగించాల్సి ఉన్నా పట్టించుకునేవారు లేరు. ప్రభుత్వ స్థలాలు లేకపోవడంతో అప్పట్లో గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారులు కనీసం ప్రకృతి వనాల వైపు కన్నెత్తి చూడడం లేదు. లక్షలాది రూపాయలతో ఏర్పాటు చేయగా అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ఆహ్లాదం లేకుండా పోయింది.

ఎండుతున్న మొక్కలు..

ప్రకృతి వనాల్లో మొక్కలకు నీరందించకపోవడంతో ఎండిపోతున్నాయి. మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత జీపీలకు అప్పగించగా నిత్యం నీరు పట్టడం, చుట్టూ గడ్డి, పిచ్చి మొక్కలు తొలగించకపోవడంతో నాటిన మొక్కలు ఎండిపోవడంతో పాటు వనాల్లో కాలు పెట్టేందుకు వీల్లేకుండా పోయింది. పల్లె ప్రకృతి వనాల సంరక్షణపై కలెక్టర్ చర్యలు తీసుకొని ఆహ్లాదం కల్పించేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉపయోగంలోకి తేవాలి



గ్రామాల్లోని ప్రకృతి వనాలు పట్టించుకునేవారు లేక ఉపయోగంలో లేవు. గ్రామానికి 2 కిలో మీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు. అంత దూరం వెళ్లడానికి ప్రజలు ఆసక్తి చూపడం లేదు. ప్రత్యేకాధికారులు ప్రకృతి వనాలను పరిశీలించడం లేదు. పర్యవేక్షణపై ఉన్నతాధికారులు దృష్టిసారించాలి.

– మోతే మధుసూదన్‌రెడ్డి, నారాయణపూర్

జీపీలకు అప్పగింత



మండలంలోని 23 గ్రామాల్లో ప్రజలకు అనుకూలంగా ప్రకృతి వనాలను ఏర్పాటు చేశాం. ఐదేళ్ల క్రితం ఉపాధిహామీ పథకంలో ప్రకృతి వనాలను అందుబాటులోకి తీసుకువచ్చి రెండేళ్లు నిర్వహణ బాధ్యతలను తాము చూసుకున్నాం. మూడేళ్ల క్రితం గ్రామ పంచాయతీలకు అప్పగించాం. – కొమురయ్య, ఉపాధిహామీ ఏపీవో, ఎల్లారెడ్డిపేట

ఘనంగా బీరప్ప ఉత్సవాలు

బోయినపల్లి: మండలంలోని అనంతపల్లి గ్రామంలో బీరప్ప ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, ఎంపీటీసీలు అక్కెనపెల్లి ఉపేందర్, కంకణాల వనజ, నాయకులు సంబ లక్ష్మీరాజం, వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, జంగ సత్యం, శోభన్, రాజిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, పర్శ మల్లేశం, వెంకటేశ్, కరుణాకర్ గ్రామ కుర్మ, యాదవసంఘం నాయకులు పాల్గొన్నారు.



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను సన్మానిస్తున్న నాయకులు

యువతి వివాహానికి ఆర్థికసాయం

ఎల్లారెడ్డిపేట: బతుకుదెరువు కోసం గల్ఫ్‌వెళ్లిన తండ్రి అక్కడే అనారోగ్యంతో మృతి చెందగా నిరుపేద యువతి వివాహానికి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ.25వేలు ఆర్థికసాయంగా అందించారు. మండలంలోని కోరుట్లపేటకు చెందిన జల్లి రాజనర్సు–సత్తవ్వ దంపతులకు ముగ్గురు సంతానం. రాజనర్సు గతంలో సౌదీకి వెళ్లగా అక్కడ అనారోగ్యంతో మృతిచెందాడు. అప్పటి నుంచి కుటుంబ భారం తల్లి సత్తవ్వపై పడింది. కూతురికి ఈనెల 20న పెళ్లి నిశ్చయం కాగా ఎమ్మెల్యే ఆర్థికసాయం అందించారు.

రైతులు వరి కొయ్యలు కాల్చొద్దు

బోయినపల్లి: రైతులు వరిపంటను కోసిన అనంతరం వరి కొయ్యలను కాల్చొద్దని ఎంఏవో ప్రణీత కోరారు. మండలంలోని తడగొండ, బోయినపల్లి గ్రామాల్లో బుధవారం రైతులకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో యాసంగి సీజన్‌లో 13,200 ఎకరాల్లో వరిసాగు చేసినట్లు తెలిపారు. చాలా గ్రామాల్లో రైతులు వానాకాలం పంటల కోసం వరి కొయ్యలను కాలుస్తున్నారని, దీంతో వాతావరణ కాలుష్యంతో పాటు, నేలలో ఉండే సూక్ష్మజీవులు, సేంద్రియ కర్బనం నశిస్తుందన్నారు. వేసవిలో కాలడంతో గాలికి మంటలు లేచి పెపులైన్లు, విద్యుత్ వైర్లు, వరి గడ్డికి నిప్పంటుకొని నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. రైతులు వరికొయ్యలు కాల్చకుండా రొటవేటర్‌తో దున్నితే వరి మేలు జరుగుతుందని ఎంఏవో సూచించారు. ఆమెవెంట ఏఈవో శ్రీదేవి, రైతులు తదితరులున్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎంఏవో ప్రణీత

పిచ్చికుక్కల దాడిలో 15 మందికి గాయాలు

వేములవాడఅర్బన్: వేములవాడ పట్టణంలో పిచ్చికుక్కల దాడిలో రెండ్రోజుల్లో 15 మంది గాయపడ్డారు. వేములవాడ పరిధిలోని శివసాయినగర్, భగవంతరావునగర్ పరిసరాల్లో మంగళ, బుధవారం పిచ్చికుక్కలు దాడి చేశాయి. మంగళవారం ఆరుగురిపై దాడి చేయగా, బుధవారం భగవంతరావునగర్ చెందిన గంప మణికంఠను, ఏడేళ్ల మంజునాథ్‌లతోపాటు మరో ఏడుగురిపై దాడి చేశాయి. వీరంతా వేములవాడ పట్టణ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందారు.



లారీలు రాక.. ధాన్యం తరలక

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్ల ధాన్యం కొనుగోలు కేంద్రంలో లారీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వట్టిమల్లలో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యం 10 లారీల ధాన్యం నిల్వ ఉంది. ప్రస్తుతం వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. లారీలు రాకపోవడంతో ధాన్యం మొలకెత్తే అవకాశం ఉందని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని జవ్వాజి శ్రీనివాస్, గొల్లపెల్లి తిరుపతి, వద్నాల లింభయ్య, గుంటి నాంపెల్లి, ఛీటి శేషు, బుర్ర ప్రశాంత్ తదితరులు కోరుతున్నారు.

‘ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ సరికాదు’



మాట్లాడుతున్న శ్రీనివాస్

సిరిసిల్లఎడ్యుకేషన్: ఎన్నికల విధుల్లో ఉన్న ఉపాధ్యాయులపై లాఠీచార్జ్ చేయడం సరికాదని టీపీయూఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గసికంటి శ్రీనివాస్, లెంకల జయకృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ నారాయణఖేడ్‌లో ఎన్నికల విధులు నిర్వహించిన దానికి భత్యం ఇవ్వాలని హక్కుగా అడిగిన దానికి లాఠీచార్జ్ చేశారన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాలుడే ట్రాక్టర్ డ్రైవర్ !



ఎల్లారెడ్డిపేటలో ట్రాక్టర్ నడుపుతున్న మైనర్ బాలుడు

ఎల్లారెడ్డిపేట: మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని అధికారులు ఎంత చెబుతున్నా ప్రజల్లో మార్పు మాత్రం రావడం లేదు. చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే ప్రమాదాలు జరిగితే ఎవరూ బాధ్యులో ఆలోచించడం లేదు. ఎల్లారెడ్డిపేట మండలంలోని వెంకటాపూర్ శివారులో బుధవారం ఇలా మైనర్ బాలుడు ట్రాక్టర్ నడిపాడు. మైనర్ బాలుడు ట్రాక్టర్ నడుపుతుండగా.. పక్కనే బాలుడి తండ్రి ఉండడం గమనార్హం. పదేళ్ల వయసు కూడా ఉండని కొడుకుకు ట్రాక్టర్ ఇచ్చి డ్రైవింగ్ నేర్పించడంపై విమర్శలు వస్తున్నాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే... మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన రాగి దేవేందర్ ద్విచక్రవాహనంపై గొల్లపల్లి బస్టాండ్ సమీపంలోకి వస్తుండగా, కుక్క అడ్డుగా వచ్చింది. కుక్కను తప్పించే క్రమంలో అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో దేవేందర్‌కు తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం 108 వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌కు చెందిన అనుప రాజు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడికి భార్య శిరీష, కూతురు, కుమారుడు ఉండగా గ్రామానికి చెందిన ఎవర్ గ్రీన్ యూత్ సభ్యులు విరాళాలు పోగుచేసి బుధవారం మృతుడి కూతురు మనుశ్రీ పేరిట రూ.30వేలు పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ బాండ్‌ను అందజేశారు. బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. దాతలు స్పందించి వారిని ఆదుకోవాలని కోరారు. ఇక్కడ యూత్ సభ్యులు బొమ్మడి స్వామి, సిరిపురం మహేందర్, ఎస్కే మజీద్, ఎండపల్లి క్రాంతి, లద్దునూరి శేఖర్, కొండేటి రవి, చకినాల విక్రమ్ ఉన్నారు.



కేటీఆర్.. నైతిక విలువలు ఏమయ్యాయి?

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

ఎల్లారెడ్డిపేట: డబ్బులు.. మద్యం.. మాంసం పంచనని పదే.. పదే చెప్పిన కేటీఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గంలో విచ్చలవిడిగా డబ్బులు పంచారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. డబ్బులు పంచనని చెప్పి అందుకు విరుద్ధంగా ప్రవర్తించిన కేటీఆర్.. నీ నైతిక విలువలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఎల్లారెడ్డిపేటలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేటీఆర్ డబ్బు.. మద్యం పంచి గెలిచారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థులు గెలుస్తలేరనే విచ్చలవిడిగా డబ్బులు పంచారన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు బీజేపీతో కుమ్మక్కై కొన్ని గ్రామాల్లో బీజేపీ అభ్యర్థికి ఓట్లు వేయించారన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్యే తీవ్ర పోటీ ఉందన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, పందిర్ల లింగంగౌడ్, కొమ్మిరిశెట్టి తిరుపతి, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి పాల్గొన్నారు,



రోడ్డుపైనే మురుగు పరుగు

కోనరావుపేట: మండలం నిజామాబాద్‌లో మురుగునీరు రోడ్డుపై పారుతుండటంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిజామాబాద్ నుంచి కోనరావుపేటకు వెళ్లే దారిలో ఇళ్లలోని మురుగునీరంతా రోడ్డుపైకి వస్తోంది. మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఈ దారిగుండా కోనరావుపేట, మామిడిపల్లి, వేములవాడ ప్రాంతాలకు వెళ్తుంటారు. గత కొన్ని రోజులుగా మురుగు పారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ రహదారిపై మురుగుకాలువ నిర్మించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

రెడ్డి సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండలంలో రెడ్డిల సంక్షేమమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుండాడి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు అలిగిరెడ్డి అమరేందర్‌రెడ్డి తన సభ్యత్వ రుసుం కింద రూ.లక్ష విరాళంగా బుధవారం అందించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెడ్డి విద్యార్థుల కోసం సంక్షేమ వసతిగృహం, ప్రత్యేక పాఠశాలల కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. రెడ్డి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలన్నారు. భవనం నిర్మాణం పూర్తి చేసేందుకు అందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కోరుట్లపేట లక్ష్మారెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, రావుల లింగారెడ్డి, మోతే లక్ష్మారెడ్డి, ఇప్ప రవీందర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రూ.లక్ష చెక్కును విరాళంగా అందిస్తున్న అమరేందర్ రెడ్డి

వెలగని వీధి దీపాలు

రుద్రంగి(వేములవాడ): మండలకేంద్రంలో రామకిష్టాపూర్, మహాలక్ష్మి కాలనీల్లో వీధిదీపాలు వెలగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో చీకటి పడిందంటే ఇళ్లనుంచి బయటికి రావాలంటేనే కాలనీల ప్రజలు జంకుతున్నారు. అధికారులకు పలుసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీల వాసులు వాపోతున్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడాపోటీలు

వేములవాడ: జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంటులో భాగంగా వేములవాడ పట్టణ స్థాయిలో టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తామని టౌన్ సీఐ వీరప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి వార్డు, విలేజ్ నుంచి కబడ్డీ, వాలీబాల్ టీంకు అవకాశం కల్పిస్తున్నామని, ఆసక్తిగల క్రీడాకారులు వివరాలను పోలీస్‌స్టేషన్‌లో అందించాలన్నారు. మరిన్ని వివరాలకు 96667 97179 నంబర్‌లో సంప్రదించాలన్నారు. మండలస్థాయిలో ప్రతిభ కనబర్చిన రెండు జట్లు జిల్లాస్థాయిలో పాల్గొంటాయన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలస్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై రమాకాంత్ తెలిపారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలస్థాయి క్రీడల్లో ప్రతి గ్రామం నుంచి కబడ్డీ, వాలీబాల్ టీంలకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలి పారు. గ్రామాల వారీగా ఆసక్తి ఉన్న వారు తమ జట్ల వివరాలను పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేయించుకోవాలన్నారు. మండలస్థాయిలో ప్రతిభ కనబర్చిన రెండు జట్లను జిల్లా స్థాయిలో పాల్గొనన్నుట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రుద్రంగి: రుద్రంగి పోలీస్ ఆధ్వర్యంలో మండలస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు రుద్రంగి ఎస్సై సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు. గ్రామాల టీం వివరాలను పోలీస్ స్టేషన్‌లో అందించాలన్నారు. మరిన్ని వివరాలకు 9492195025 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

కోనరావుపేట: జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండలస్థాయి కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంటు నిర్వహిస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. కోనరావుపేటలో నిర్వహించే మండలస్థాయి టోర్నమెంట్‌లో ప్రతి గ్రామం నుంచి కబడ్డీ, వాలీబాల్ టీమ్‌కు అవకాశం ఇస్తున్నామని, ఆసక్తి గల క్రీడాకారులు గురువారం సాయంత్రం 4 గంటల్లోపు టీమ్ వివరాలు అందించాలన్నారు. వివరాలకు 7288814318 నంబర్‌లో సంప్రదించాలన్నారు. మండలస్థాయిలో ప్రతిభ రెండు జట్లను జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

తంగళ్లపల్లి: మండలంలో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎస్సై దాస సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు వివరాలను పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9848 742811 నంబర్‌లో సంప్రదించాలని కోరారు. ప్రతిభ కనబ రిచి న జట్లు జిల్లాస్థాయిలో పాల్గొనున్నట్లు పేర్కొన్నారు.